**GOVERNMENT OF TELANGANA**
**<u>ABSTRACT</u>**

Animal Husbandry, Dairy Development & Fisheries Department – Guidelines for implementing Sheep Rearing Development in the State - Orders – Issued.

=====================================================================

**ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT & FISHERIES (AH) DEPARTMENT**

**<u>G.O.Rt.No.52,</u>** **<u>Dated:11.04.2017.</u>**

**<u>O R D E R:</u>**

Government after careful consideration approves the guidelines for implementing Sheep Rearing Scheme for supply of four lakh sheep units at an estimated project cost of Rs.5000 Crores for strengthening of Rural economy in the State for the years 2017-18 and 2018-19 which are annexed to this order as Annexure-I and Calendar of Operations as Annexure-II.

2. The Managing Director, Telangana State Sheep and Goat Development Cooperative Federation Limited, Hyderabad shall take necessary action accordingly.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)**

**SURESH CHANDA**
**SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT**

To
The Managing Director,
Telangana State Sheep & Goat Development
Cooperative Federation Limited, Hyderabad.
<u>Copy to:</u>
The Director of Animal Husbandry, Hyderabad.
All the District Collectors
The Director of Treasuries & Accounts, Telangana, Hyderabad.
The P.S. to Special Chief Secretary to Govt. AHDD&F Department, Telangana.
SC/SF

//Forwarded::By order//

SECTION OFFICER

(11-04-2017 తేదీ గల ఏహెచ్‌డిడి అండ్ ఎఫ్ ( ఏహెచ్) శాఖ జి.ఓ.ఆర్‌టి.నెం. 52 కు అనుబంధం-1)

## గొర్రెల పెంపకం కార్యక్రమం – మార్గదర్శకాలు

1) గొర్రెల పెంపకానికి ముందుకు వచ్చే గొల్ల, కుర్మ కుటుంబాలకు చెందిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ సొసైటీల్లో సభ్యులుగా చేర్పించాలి. ఒక కుటుంబంలో ఎందరినైనా సభ్యులుగా చేర్పించవచ్చు. అవసరమైన చోట అవసరమైనన్ని కొత్త సొసైటీలు కూడా ఏర్పాటు చేస్తారు.

2) సొసైటీల్లో చేరిన వారందరికీ గొర్రెల యూనిట్ అందిస్తారు. ఇప్పటికే గొర్రెలు ఉన్న వారికి కూడా మళ్ళీ గొర్రెల యూనిట్ మంజూరు చేస్తారు. కుటుంబంలో ఎవరైనా ఉద్యోగం చేస్తున్నా సరే, ఆ కుటుంబంలోని ఉద్యోగి సోదరుడు లేదా తండ్రి గొర్రెల పెంపకం చేపట్ట దలిస్తే అతడికి కూడా గొర్రెల యూనిట్ అందిస్తారు.

3) ఒక్కో యూనిట్‌లో 20 గొర్రెలు, ఒక పొట్టేలు ఉంటాయి. ఒక్కో యూనిట్‌కు లక్షా 25 వేల రూపాయల వ్యయం అవుతుంది. బ్యాంకులతో సంబంధం లేకుండానే పథకం అమలు చేయాలి. ఇందులో 25 శాతం ( రూ. 31,250) లబ్ధిదారుడు తన వాటా ధనంగా చెల్లించాలి. 75 శాతం ( రూ.93,750) ప్రభుత్వం సబ్సిడీ గా అందిస్తుంది.

4) రాష్ట్రంలో గొల్ల, కుర్మ కుటుంబాలు నాలుగు లక్షల వరకూ ఉంటాయని అంచనా. ఇంతకు మించి ఉన్నప్పటికీ అందరికీ పథకం వర్తింప చేస్తారు. మొదటి ఏడాది సగం మందికి, వచ్చే ఏడాది మిగతా సగం మందికి యూనిట్లు మంజూరు చేస్తారు. మొదటి విడత లబ్ధిదారులను ఎంపిక చేయడానికి గ్రామాల వారీగా ల్యాటరీ పద్ధతిని అవలంభిస్తారు.

5) పథకం అమలులో కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ఎక్కడ ఏ మాత్రం అవినీతి జరిగినా సంబంధీకులపై కఠిన చర్యలు తీసుకొనుట జరుగుతుంది. స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయం ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తుంది.

6) రాష్ట్రస్థాయిలో గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య ఎండి డాక్టర్ వి.లక్ష్మా రెడ్డి కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు.

7) జిల్లాస్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో పశుసంవర్థకశాఖ అధికారులు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

8) మండల స్థాయిలో ఎమ్మార్వో, ఎంపీడీఓ, పశువు వైద్యుడితో కూడిన త్రిసభ్య బృందం క్షేత్రస్థాయిలో పథకాన్ని నిర్వహిస్తుంది.

Contd.2

9) సొసైటీల్లో కొత్త సభ్యులను చేర్పించడానికి త్వరలోనే వారోత్సవం నిర్వహించడం జరుగుతుంది. అధికారులే గ్రామాలకు వెళ్ళి గొల్ల, కుర్మ కుటుంబాలకు చెందిన వారిని సొసైటీల్లో సభ్యులుగా చేర్పిస్తారు. ఇప్పటికే ఉన్న గొర్ల సంఖ్యను నిర్ధారిస్తారు.

10) పంపిణీ చేసే గొర్రెలను ఖచ్చితంగా పక్క రాష్ట్రాల నుండే కొనాలి. తెలంగాణలో గొర్రెలను కొనవద్దు. ఈ విషయంలో ప్రభుత్వం అత్యంత ఖచ్చితంగా వ్యవహరిస్తుంది. అధికారులు పక్క రాష్ట్రాలకు వెళ్ళి గొర్రెలను కొనుగోలు చేయాలి. గొర్రెల రవాణా, వాటి భీమా ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుంది. ప్రతీ గొర్రెకు భీమా కల్పిస్తారు.

11) కొత్తగా కొనుగోలు చేసిన వాటికే కాకుండా ఇప్పటికే గొల్ల, కుర్మల దగ్గరున్న గొర్రెలకు కూడా భీమా కల్పిస్తారు.

12) వర్షాకాలంలో తొలకరి కురిసిన తర్వాత గొర్రెలు గ్రామాలకు వచ్చే విధంగా ప్రణాళికలు తయారు చేయబడును.

13) అడవిలో మేకలకే తప్ప గొర్రెలకు నిషేదం లేదు. అడవిలో గొర్రెలు గడ్డి తినడానికి అనుమతించాలని అటవీశాఖ అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

14) రాష్ట్రంలో 67.50 లక్షల ఎకరాల అటవీభూమి ఉంది. 25 లక్షల ఎకరాల వరకు వ్యవసాయానికి ఉపయోగపడని భూమి (గుట్టలు, రాళ్ళతో కూడినది) ఉంది. యాదవుల దగ్గర కూడా వ్యక్తిగతమైనది మరో 15 లక్షల ఎకరాల వరకు భూమి ఉంది. మొత్తంగా గొర్రెల మేతకు ఉపయోగపడే భూమి కోటి ఎకరాల వరకు ఉంది. ఈ భూమిలో గొర్రెలకు బలవర్ధకమైన స్టైలో గడ్డిరకం పెంచుటకు చర్యలు చేపట్టబడును.

15) మామిడితో పాటు ఇతర పండ్ల తోటల మధ్య కూడా గొర్రెలను మేపించడం, మంద పెట్టించడం అటు రైతులకు, ఇటు పెంపకందారులకు పరస్పర లాభదాయకం గా ఉంటుంది. గొర్రెలు పండ్లతోటలను పాడు చేయవు. వాటి మధ్యలో గడ్డి మాత్రమే తింటాయి. గొర్రెలు తినే గడ్డివల్ల, గొర్రెల ఎరువుల వలన పండ్లతోటలు ఉన్న భూములు సారవంతం అవుతాయి. పెద్దఎత్తున సేంద్రీయ ఎరువు లభిస్తుంది. ఇది రైతులకు ఉపయోగం. ఈ విషయాన్ని అటు రైతులకు ఇటు గొర్రెల పెంపకందారులకు అధికారులు విడమర్చి చెప్పి పండ్లతోటల్లో కూడా మేత మేసే అవకాశం కల్పిస్తారు.

Contd.3

16) గొర్రెలు అనారోగ్యానికి గురికాకుండా, అనారోగ్యం పాలైన వాటికి మంచి వైద్యం అందించే విధంగా పశువైద్యాన్ని మెరుగుపర్చటం జరుగుతుంది. గొర్రెలను కొనుగోలు చేసే సందర్భంలోనే వాటి ఆరోగ్యాన్ని పరీక్షిస్తారు. గొర్రెలకు నట్టల మందును ఏడాదికి మూడు సార్లు ఇవ్వబడును. ఇతర వ్యాక్సిన్‌లు కూడా కొరత లేకుండా సరఫరా చేయబడును.

17) గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున సంచార పశువైద్యశాలలు ఏర్పాటు చేయబడును. ప్రతి మండలంలో పశువైద్య వ్యవస్థను బలోపేతం చేయుట కొరకు ప్రస్తుతం ఉన్న 881 మంది పశువైద్యులకు తోడు కొత్తగా 309 మంది వైద్యులను నియామకం చేయబడును. ఇతర సహాయక సిబ్బంది నియామకం కూడా చేయబడును. రాబోయే రెండేళ్ళలోనే తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల సంఖ్య అనేక రెట్లు పెరుగుతుంది. కాబట్టి దానికి అనుగుణంగా పశువైద్యాన్ని బలోపేతం చేయడం జరుగుతుంది. గొర్రెల ఆరోగ్యం కాపాడటానికి ప్రాధాన్యం ఇవ్వబడును.

18) గొర్రెల మార్కెటింగ్ కోసం కూడా ప్రత్యేక చర్యలు తీసుకొనుట జరుగును. ప్రతీ రెండు, మూడు మండలాలకొకటి చొప్పున గొర్ల అంగడి ( సంత) ఏర్పాటు చేయబడును.

తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల పెంపకంలో ప్రావీణ్యం, అనుభవం కలిగిన గొల్ల, కుర్మలు ఉన్నారు. వారికి అవసరమైన చేయూత ఈ పథకం ద్వారా అందివ్వడం వలన గొర్రెల పెంపకాన్ని పెద్దఎత్తున చేపడతారు. దీని వల్ల తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన మాంసాన్ని అందించడంతో పాటు ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా మాంసం ఎగుమతి చేయడం సాధ్యమవుతుంది. గొల్ల, కుర్మలు ఆర్థికంగా బాగుపడతారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టమవుతుంది.

సురేష్‌చందా
ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

**ANNEXURE-2**
**(G.O.Rt.No.52 AHDD & F (AH) Department, dated.11.04.2017)**

# Special Package for Shepherd Communities
# Calendar of Operations for Distribution of Sheep Units

| S.No | Activity | Components | Time Line |
|---|---|---|---|
| **1** | **Planning phase** | Communication of Guideline by Govt. | 11 – 20 Apr 2017 |
| | | Communication of Model bylaws for society formation | |
| | | Communication of District Guideline and Mandal Committee | |
| | | Supply of Applications and Stationery for Society Registration | |
| **2** | **Awareness Campaign** | District Workshops with Vets, Revenue and MPDOs | 20 – 30 Apr 2017 |
| | | Mandal level Workshop / meetings | |
| | | Awareness among members of Societies | |
| **3** | **Society Formation and Membership Enrolment** | Village visits by AHD teams for membership drive and society formation | 1 – 10 May 2017 |
| **4** | **Selection of beneficiaries by Mandal teams** | Village level gram sabhas and selection of beneficiary by lottery | 10 – 20 May 2017 |
| | | Publicity campaign | |
| **5** | **Arrangements for fodder development** | Identification of various lands and fodder seed requirement | 20 – 30 May 2017 |
| | | Positioning of Fodder Seed& chaff cutters | |
| **6** | **Insurance Arrangements** | Identification of insurance company and procurement of tags and applicators | 1 –10 June 2017 |
| | | Insurance of existing sheep | |
| **7** | **Grounding Phase** | Procurement of sheep | 20 Jun 2017 onwards |
| | | Documentation | |
| **8** | **Health care follow up** | Deworming & vaccinations | 20 Jun 2017 onwards |

**SURESH CHANDA**
**SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT**